:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (06.10.2020)

01. పల్లవి :

ఇతడే యతడు గాబోలేలిక బంటును నైరి !
మితిలేని రాఘవుడు మేటి హనుమంతుడు !! !! ఇతడే !!

02. చరణం :

జలధి బంధించి దాటె చలపట్టి రాఘవుడు !
అలరి వూరకే దాటె హనుమంతుడు !
అలుకతో రావణుని యదటణచెనతడు !
తలచి మైరావణుని దండించె నితడు !! !! ఇతడే !!

03. చరణం :

కొండ వెల్లగించె దొల్లి గోవర్ధనుడతడు !
కొండతో సంజీవి నెత్తె కోరి యితడు !
గుండు గరచె నహల్య కొరకు సీతాపతి !
గుండు గరగగ పాడె కోరి యితడు !! !! ఇతడే !!

04. చరణం :

అంజనాచలము మీద నతడు శ్రీ వేంకటేశు- !
డంజనీ తనయుడాయ అనిలజుడితడు !
కంజాప్తకుల రామ ఘనుడు తానును దయా- !
పుంజమాయ మంగాంబుధి హనుమంతుడు !! !! ఇతడే !!

- - -